ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

తెలంగాణ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్



మాట్లాడుతున్న తెలంగాణ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్

బంజారాహిల్స్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయమని తెలంగాణ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థికి అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. బీసీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ ను ఎంపిక చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇది బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన బీసీలకు న్యాయం చేయాలనే దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని తెలిపారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓబీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రవికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, మైనారిటీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ అస్మతున్నీసా తదితరులు పాల్గొన్నారు.

నవీన్ యాదవ్ తరపున ప్రచారం

ఖైరతాబాద్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఖైరతాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ఎస్.కె షరీఫ్, నాయకులు ఎం.మహేందర్ బాబు, టీఎన్‌జీఓ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు చర్చిలో ప్రార్థనల కోసం వచ్చిన క్రైస్తవులను ఓటు వేసి నవీన్ కు మద్దతు తెలపాలని కోరారు. ఇందులో విశాల్ తదితరులు ఉన్నారు.



ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల 1990 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పంజాగుట్ట, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): ఎర్రమంజిల్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలకు ఘనమైన చరిత్ర ఉంది. ఇందులో చదువుకున్న వారు వివిధ రంగాలలో రాణిస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల భవనాన్ని ప్రభుత్వం నిమ్స్ ఆసుపత్రికి కేటాయించింది. ఇటీవల పాఠశాల కోసం సుమారు రూ. 7 కోట్ల వ్యయంతో వేరే ప్రాంతంలో కొత్త భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఉన్న భవనాన్ని త్వరలో కూలగొట్టి నిమ్స్ ఆసుపత్రి కొత్త భవనాలను నిర్మించనున్నారు. పాఠశాల భవనాన్ని పడగొడుతున్న నేపథ్యంలో 1990లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు చివరిసారిగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో తిరుగుతూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా పాల్గొన్నారు. తాము చదువుకున్న పాఠశాల భవనం ఇక ఉండదని తెలుసుకుని బాధపడ్డారు.



శిల్పారామంలో భరత నాట్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

అలరించిన నృత్య ప్రదర్శన

హైటెక్ సిటీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం రాగసుధ డాన్స్ అకాడమీ అనురాధ శిష్య బృందంచే ప్రదర్శించిన భరత నాట్య నృత్య ప్రదర్శన అలరించింది. ఆనంద నర్తన గణపతి, పుష్పాంజలి, శివస్తుతి, గణపతి కౌతం, జావళి, తిల్లాన, దుర్గాదేవి, మహాలక్ష్మీ కౌతం, సరస్వతి స్తుతి, మూషికవాహన తదితర అంశాలను సహస్ర, అద్వైత, శాన్విక, హంసిక, ఆర్య, నక్షత్ర, ప్రీతి, రాగ, సౌజన్య, అనన్య, భాగ్య, శాన్వి, స్వాతి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

డాక్టర్ మనోహర్ లోహియాకు నివాళులు

తార్నాక, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించిన సిద్ధాంతకర్త, పోరాటయోధుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా అని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. సింహాద్రి యాదవ్ అన్నారు. డాక్టర్ లోహియా వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం తార్నాకలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రొ.సింహాద్రి, నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొ.సింహాద్రి మాట్లాడుతూ డాక్టర్ లోహియా సమాజ్‌వాది ఉద్యమంతో ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో 1960లోనే ఉత్పత్తి కులాలను అధికారంలో భాగస్వామ్యం చేయటంలో సఫలీకృతుడయ్యారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సామాజిక వర్గాలు లోహియా చైతన్యాన్ని అందిపుచ్చుకుని మరో సామాజిక విప్లవ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

చిన్నారుల భవిష్యత్‌కు రెండు చుక్కలు..



రహ్మత్ నగర్ కూడలిలోని గ్రంథాలయంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న గ్రంథ పాలకుడు శ్రీనివాస్ - బోరబండ, (ఆంధ్రజ్యోతి)



పల్స్‌పోలియో స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న సనత్ నగర్ నియోజకవర్గం బీపీపీ జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, ఇంటలెక్చువల్ సెల్ జాయింట్ కన్వీనర్ శివప్రసాద్ తదితరులు

- బోరబండ, (ఆంధ్రజ్యోతి)

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కంచుకోట అని మరోసారి నిరూపించాలి

ఉప ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో పార్టీ గెలుస్తుంది

బూత్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్



అభివాదం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్‌యాదవ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ల

బంజారాహిల్స్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని మరోసారి నిరూపించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ అన్నారు. సోమాజిగూడ డివిజన్ శాలివాహన నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు చేరువై, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉప ఎన్నికల్లో యాభై వేల మెజారిటీతో కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ, విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి బహుమతి గా ఇవ్వాలని కోరారు. పది సంవత్సరాల్లో ఎన్నడూ జరగని అభివృద్ధి రేవంత్‌రెడ్డి చేసి చూపించారని నవీన్‌యాదవ్ గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరిగాయని వీటిలో 60 శాతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ల, కార్పొరేటర్ వనం సంగీతా శ్రీనివాస్‌యాదవ్, గొంటి శ్రీనివాస్‌యాదవ్, నారికెళ్ల నరేష్, కిరణ్‌యాదవ్, మనోజ్ యాదవ్, మాజీద్, గొంటి సాయినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అజారుద్దీన్‌ను కలిసి మద్దతు కోరుతున్న నవీన్‌యాదవ్

అజారుద్దీన్‌ను కలిసిన నవీన్

ఏఐసీసీ నాయకుడు అజారుద్దీన్‌ను ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశాడు. ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరడంతో తన వంతు సహాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



బూత్‌స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, కార్పొరేటర్లు మన్నె కవిత, రాజ్‌కుమార్ పటేల్

అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించండి

బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపుకోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రుల ఇంటింటి ప్రచారం



కాంగ్రెస్ బాకీ కార్డులను ఓటర్లకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, బండారు లక్ష్మారెడ్డి

యూసుఫ్ గూడ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రజలకు చేసిన సేవలు, బస్తీలకు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ అన్నారు. ఆదివారం శ్రీనగర్ కాలనీ అభ్యర్థి మాగంటి సునీత, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, మన్నె కవిత, బోరబండలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత, ఎస్‌పీఆర్ హిల్స్‌లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, వినయ్ భాస్కర్, వెంగళరావు నగర్‌లో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్, కార్పొరేటర్ దేదీప్య రావు ఎన్నికల ప్రచారం, బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఉప ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. అనంతరం ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను వారు పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో పలు కార్పొరేషన్‌ల మాజీ ఛైర్మన్లు, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డెర హక్కులు సాధించేవరకు ఉద్యమం ఆగదు

కాంట్రాక్టర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల రామచంద్రరావు



ఎర్రగడ్డ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): వడ్డెర సమాజం ఇక మౌనంగా ఉండదని న్యాయం, హక్కులు సాధించేవరకు తాము ఉద్యమం కొనసాగిస్తామని కాంట్రాక్టర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల రామచంద్రరావు అన్నారు. ఆదివారం ఎర్రగడ్డలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయాల్లో వాగ్దానాలు చేస్తూ ఆ తర్వాత మళ్లీ వడ్డెర కులాన్ని విస్మరించే ధోరణి వివిధ పార్టీలలో ఆగాలన్నారు. వడ్డెర కులం గౌరవం, హక్కులు కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం పలు పార్టీలు వడ్డెర కులాన్ని మచ్చిక చేసుకుని ఓట్లు కొల్లగొట్టడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. కానీ ఈసారి అలా కాకుండా వడ్డెర కులానికి తగిన ప్రాధాన్యత నిచ్చి రాష్ట్ర, కేంద్రస్థాయిలో తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన పార్టీకి తమ మద్దతు ప్రకటిస్తామని ఆయన తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం వడ్డెర కులాన్ని అణగదొక్కడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. వడ్డెర సమాజానికి ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్డెర యువతకు ఉపాధి, విద్య, వ్యాపార అవకాశాల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయాలని, కులానికి రాజకీయంగా, సామాజికంగా మద్దతిచ్చే విధంగా ప్రభుత్వ విధానాలను పునర్‌నిర్మించాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

'మున్నూరు కాపులను విస్మరించిన ప్రభుత్వం'



అభివాదం చేస్తున్న మున్నూరుకాపు పటేల్ విద్యార్థి యువజన సంఘం ప్రతినిధులు

పంజాగుట్ట, అక్టోబరు12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మున్నూరు కాపు పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంప్రసాద్ పటేల్ ఆరోపించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఏపీ, తెలంగాణ లో తమ సామాజిక వర్గం వారు లేని క్యాబినెట్ లేదన్నారు. చరిత్రలోనే మొదటిసారి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వలేదన్నారు. బీసీ జనాభాలో 25 శాతానికి పైగా ఉన్నా కనీసం కార్పొరేషన్‌కు నోచుకోలేదని, ఎన్నికల ముందు ప్రతి జిల్లా కేంద్రంలో బాలబాలికల హాస్టల్ కోసం రెండెకరాల స్థలం, మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్, ప్రతీ సంవత్సరం వెయ్యి కోట్ల నిధులు కేటాయిస్తామని, కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 22 నెలల గడుస్తున్నా ఇంత వరకు అమలు చేయలేదన్నారు. కులగణనలో సైతం కేవలం ఐదు శాతం ఉన్నట్లు ప్రకటించారని, అన్ని రకాలుగా మున్నూరుకాపులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం తన వివక్షపూరితమైన వైఖరిని మార్చుకోకుంటే ముఖ్యమంత్రి, మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం మున్నూరు కాపు పటేల్ విద్యార్థి, యువజన సంఘం జెండా, ఎజెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు సురేశ్ కుమార్ పటేల్, శివ పటేల్,ప్రశాంత్ పటేల్,వినోద్ పటేల్, శ్రీకాంత్ పటేల్,వెంకటేశ్ పటేల్, సాయి పటేల్, రాజేశ్, సాయిచరణ్ పటేల్, జర్నలిస్టు ఫోరం నాయకులు పి. ఆరుణ్ కుమార్ పటేల్,వెంకట్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం : కిషన్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసి ముదిరాజ్ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



అలయ్ బలయ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

బౌద్ధనగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్ కులస్తులకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం ఇస్తామని కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయనతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కిషన్‌రెడ్డి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తామని, వారి హక్కుల కోసం కృషి చేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా అందరూ ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధనకోసం పోరాడాలన్నారు.

అనంతరం మాల్కాజగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల్లో ఉంటూ వారి బాగోగులు కోరేవాడే నిజమైన నాయకుడని, రాజకీయాలు ఎవరికి శాశ్వతం కావాన్నారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులను అభినందిస్తున్నానన్నారు. ముదిరాజ్ కులస్తులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమసంఘం ఫౌండర్ ఛైర్మన్ సంజీవి ముదిరాజ్, అధ్యక్షుడు అమ్మగారి యాదగిరి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వి.సతీష్‌ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకుడు ఎం.నాగేశ్ ముదిరాజ్, లల్లా ముదిరాజ్, సభ్యులు కనకట్ల హరి, ఆకారం రమేష్, గణేశ్ ముదిరాజ్, గౌరీ గణేశ్, సునీల్ ముదిరాజ్, విజయ్‌కుమార్, వద్ది శ్రీను, మాణికేశ్వరినగర్ శ్రీనివాస్, వెంకటస్వామి, తుమ్మల శ్రీనివాస్, రాంబాబు ముదిరాజ్, మేకల కీర్తి, ప్రవల్లిక, సుజాత, మమత తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



కర్నాకర్ (ఫైల్)

అడ్డగుట్ట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తుకారాంగేట్ పోలీసుల వివరాల ప్రకారం.. అడ్డగుట్ట తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా జయ ప్రకాశ్‌నగర్‌కు చెందిన కర్నాకర్ (59) ఆదివారం ఉదయం మహేంద్రాహిల్స్ నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు.

దీంతో వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారువచ్చి అతడిని వైద్యం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్

ఏఎస్‌రావునగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ యజమాన్యాల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ఆరోపించారు. ఆదివారం కమలానగర్‌లో నిర్వహించిన సీఐటీయూ కాప్రా సర్కిల్ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలన్నారు. సభ అనంతరం సీఐటీయూ కాప్రా సర్కిల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా పి.గణేష్, సభ్యులుగా కొండల్‌రెడ్డి, మణికంఠ, నరసింహ, కృష్ణ, సుధాకర్, రమేష్, ఆదం, బీమా, రవిందర్‌రెడ్డి, యాదగిరి, అశోక్, దుర్గయ్య, శాంతకుమారి, ఎల్లమ్మ, రామకృష్ణ, రాజిరెడ్డి, ఖాజా, మహేష్, వెంకట్రావు తదితరులు ఎన్నికయ్యారు.



మహాకాళి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కార్పొరేటర్ విజయారెడ్డితో ఆలయ చైర్మన్ ఫకీరయ్య యాదవ్

వైభవంగా మహాకాళి విగ్రహ ప్రతిష్ఠాపన

ఖైరతాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ మహాభారత్ నగర్ మహాకాళి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠ బలిహారంలను పండితులు వలబోజు హరికృష్ణాచార్యులు బృందం ఆధ్వర్యంలో జరిగాయి. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జి.కృష్ణ యాదవ్‌లతో పాటు పలువురు ప్రముఖులు హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కాసగాని ఫకీరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి తోడేటి నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. సాయంత్రం మహాభారత్ నగర్ బస్తీలోని ప్రతీ ఇంటి నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

విదేశాలకు పంపుతామని మోసం

యూసుఫ్ గూడ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): విదేశాలకు పంపుతానని లక్షలలో డబ్బులు వసూలు చేసి మోసం చేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీనగర్ కాలనీకి చెందిన శుభంకర్ తివారి.. ఆగస్టు 2004లో మనీషా బగారి, ముస్తాక్‌లను అమీర్‌పేటలోని తమ కార్యాలయంలో కలిశాడు. ఎస్ఐజీ విద్యార్థులతో కలిసి అమెరికాకు పంపిస్తానని తివారిని రూ.24 లక్షలు అడిగారు. అయితే జనవరి 2024 నుంచి 2025 జూన్ వరకు విడతల వారీగా వివిధ బ్యాంకుల నుంచి వారి బ్యాంకు ఖాతాలకు తివారి రూ.24 లక్షలు చెల్లించాడు. కొంతకాలం తర్వాత ఉద్యోగం ఇప్పించకుండా, అమెరికాకు పంపించకుండా ఇద్దరు తప్పించుకు తిరుగుతున్నారు. ఎంతకీ కార్యాలయంలో ఆఫీసులో వారు లేకపోవడంతో విసిగి చెందిన తివారి ఆదివారం ఇద్దరిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వ్యాపారం చేద్దామని నమ్మించి ద్రోహం

యూసుఫ్ గూడ, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): వ్యాపారం చేద్దాం.. సగ భాగం ఇస్తానని నమ్మించి మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కమలాపురి కాలనీకి చెందిన అచ్యుత విజయ భాస్కర రావు హాస్టల్ నిర్వహిస్తున్నాడు. ఖమ్మం జిల్లా బూర్గం పహాడ్‌కు చెందిన మారం హర్షవర్ధన్ రెడ్డి విజయ భాస్కర రావు ఉంటున్న హాస్టల్‌కి వస్తూ ఆయనతో పరిచయం పెంచుకున్నాడు. ఇద్దరం కలిసి వ్యాపారం చేద్దామని అందుకు రూ.50 లక్షలు హర్షవర్ధన్ రెడ్డి విజయ భాస్కర రావుని అడిగాడు. విజయ భాస్కర రావు తన వద్ద ఉన్న సుమారు 412 గ్రాముల బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ.50 లక్షలు ఇచ్చాడు. వ్యాపారం చేయకుండా, తిరిగి డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో హర్షవర్ధన్ తండ్రి, తల్లికి విజయ భాస్కర రావు చెప్పాడు. తండ్రి, తల్లి సమక్షంలో పలుమార్లు మాట్లాడి డబ్బులు తిరిగి ఇస్తానని ఒప్పుకొని ఇవ్వలేదు. దీంతో మానసికంగా కృంగిపోయిన బాధితుడు ఆత్మహత్య యత్నం కూడా చేశాడు. అయినా వ్యాపారంలో సగ భాగం ఇవ్వలేదు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని బాధితుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.



సకాలంలో పనులు పూర్తి చేసిన సందర్భంగా భానుక నర్మదను సన్మానిస్తున్న తాడ్‌బంద్ బజార్ బస్తీవాసులు

సమస్య రహిత కంటోన్మెంట్‌గా తీర్చిదిద్దేలా కృషి

● భానుక నర్మద

బోయినపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : రాబోయే రోజుల్లో కంటోన్మెంట్‌ను సమస్య రహితంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు తాడ్‌బంద్ బజార్ ప్రాంతంలో కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో స్థానిక బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు ఆదివారం బస్తీలో నర్మదా పర్యటించారు. స్థానిక బస్తీవాసులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. 15 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపడం పట్ల హర్షం వ్యక్తం చేసి ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్య ఉందని తెలిపిన వెంటనే స్పందించి నిధులను మంజూరు చేయించి సకాలంలో పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. బస్తీలు, కాలనీల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, వినోద్, అజీజ్, నరేష్, జహంగీర్, అక్షయ్, లడ్డూ, రాకేష్, శివ, బస్తీవాసులు పాల్గొన్నారు.

డాక్టర్ రామ్ మనోహర్ లోహియాకు నివాళులు

తార్నాక, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించిన సిద్ధాంతకర్త, పోరాటయోధుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా అని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. సింహాద్రి యాదవ్ అన్నారు. డాక్టర్ లోహియా వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం తార్నాకలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రొ.సింహాద్రి, నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొ.సింహాద్రి మాట్లాడుతూ డాక్టర్ లోహియా సమాజ్‌వాది ఉద్యమంతో ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో 1960లోనే ఉత్పత్తి కులాలను అధికారంలో భాగస్వామ్యం చేయటంలో సఫలీకృతుడయ్యారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సామాజిక వర్గాలు లోహియా చైతన్యాన్ని అందిపుచ్చుకుని మరో సామాజిక విప్లవ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



ఘనంగా బొడ్రాయి వేడుకలు

బొల్లారం రిసాలాబజార్‌లో నాభిశిల(బొడ్రాయి) వేడుకలు ఆదివారం రెండవ రోజు ఘనంగా జరిగాయి. నిర్వాహకులు కుటుంబాలతో కలసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాభి శిలను పురవీధుల్లో ఊరేగించారు.

- తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి



అల్పాహారం అందజేత

గోవింద్ శాంతి శిబిరం బింజ్‌రాజ్కు సొసైటీ అధ్యక్షుడు రమేష్ బింజ్ రాజ్కు ఆధ్వర్యంలో ఆదివారం మారేడుపల్లిలో 250 మందికి అల్పాహారాన్ని అందజేశారు. మానవ సేవయే మాధవ సేవగా ప్రతి ఆదివారం అల్పాహారం అందజేయడానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

- మారేడుపల్లి, ఆంధ్రజ్యోతి

రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ది రెండు నాల్కల ధోరణి

● తెలంగాణ కమ్యూనిస్టు అధ్యక్షుడు వెంకటస్వామి

రాంనగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తుందని తెలంగాణ కమ్యూనిస్టు అధ్యక్షుడు వెంకటస్వామి ఆరోపించారు. బీసీ జనాభా ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేయాలని కోరారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సమస్యలు, పార్టీ హామీలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం సీఎం రేవంత్‌రెడ్డి అన్ని పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి ఢిల్లీలో ఒత్తిడి తీసుకురావాలన్నారు. రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి, సోషలిస్ట్ పార్టీ ఇండియా యునైటెడ్ అధ్యక్షుడు పురుషోత్తం, బహుజన ముక్తి పార్టీ అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్, నాయకులు హరీష్, సయ్యద్ అక్తర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

అడ్డగుట్ట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తుకారాంగేట్ పోలీసుల వివరాల ప్రకారం అడ్డగుట్ట తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా జయప్రకాశ్‌నగర్‌కు చెందిన కర్నాకర్(59) ఆదివారం ఉదయం మహేంద్రాహిల్స్ నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారువచ్చి అతడిని వైద్యం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



కర్నాకర్ (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో కూరగాయల వ్యాపారికి గాయాలు

తిరుమలగిరి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో కూరగాయల వ్యాపారి గాయపడిన సంఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆల్వాల్ అంబేడ్కర్‌నగర్‌కు చెందిన ఓదెలు బోయినపల్లి మార్కెట్ యార్డులో కూరగాయలు వ్యాపారం చేస్తుంటాడు. అయితే ఇంటి నుంచి మార్కెట్ వెళుతుండగా లాల్ బజార్ గన్ రాక్ చౌరస్తాకు రాగానే అతడిని కారు ఢీకొంది. దాంతో ఓదేలు తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్సు ద్వారా చికిత్స నిమిత్తం ఎల్‌బీ నగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రస్తుతం క్షతగాత్రుడు చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పటాకుల షాప్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

తిరుమలగిరి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పరిమితికి మించి టపాసులు నిల్వ ఉంచిన దుర్గా మెస్సర్స్ ఎంటర్‌ప్రైజెస్ షాప్‌లో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్, తిరుమలగిరి పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో పక్కా సమాచారంతో దాడి చేశారు. పరిమితికి మించి నిల్వ ఉన్న టపాసులను సీజ్ చేశారు. యాజమాన్యం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిన్నారుల భవిష్యత్తుకు రెండు చుక్కలు

● పల్స్ పోలియోకు లష్కర్‌లో విశేష స్పందన

● చుక్కల మందు వేసిన వైద్య సిబ్బంది



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న నర్సింగ్ విద్యార్థిని



మారేడుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న హైదరాబాద్ జిల్లా ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఎస్.సంగీత



మహ్మద్‌గూడలో చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్ తదితరులు



కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు పరిధిలోని నందమూరినగర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్

- బోయినపల్లి, ఆంధ్రజ్యోతి



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ వీరు నాయక్



వారాసిగూడలో చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న వైద్యాధికారిణి ఎలిజబెత్ తదితరులు

బౌద్ధనగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలియో వ్యాధిని నిర్మూలించాలంటే ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించాలని సీతాఫల్ మండి ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్, మహ్మద్‌గూడ రెడ్ క్రాస్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి ఎలిజబెత్ కోరారు. ఆదివారం వారాసిగూడ, మహ్మద్‌గూడ, సీతాఫల్‌మండి తదితర ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలను వేశారు. చిన్నారులు పోలియోవ్యాధి బారిన పడకుండా ఉండాలంటే 0-5 సంవత్సరాల లోపు బాల, బాలికలకు పల్స్‌పోలియో చుక్కలను వేయించాలని కోరారు. ఈ రోజు కేంద్రాలకు వచ్చి పోలియో చుక్కలను వేయించుకోని చిన్నారులను గుర్తించి 13, 14వ తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ ఎలిజబెత్ తెలిపారు. రాష్ట్ర వైద్యపరిశీలకులు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగన్నాథ్‌రెడ్డిలు ఆదివారం పలు పోలియోకేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్నకుమారి, ఆశా వర్కర్స్, అంగన్‌వాడి టీచర్స్‌లు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో 5919 మంది చిన్నారులకు..

అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం పరిధిలో 5919 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం ఇన్‌చార్జి వైద్యాధికారి వీరు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంహెచ్‌ఓ డిప్యూటీ డాక్టర్ జయశ్రీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం పరిధిలో అంగన్‌వాడీ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులు, బస్టాపుల వద్ద కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రెండు రోజుల ముందుగానే పల్స్ పోలియోపై ప్రచారం చేశామని మొదటి రోజు 96.34 శాతం పోలియో చుక్కలు వేశామన్నారు.

మారేడుపల్లిలో..

అంగవైకల్య నివారణకు రెండు పోలియో చుక్కలు వేయించుకుంటే పోలియోను అరికట్టవచ్చని హైదరాబాద్ జిల్లా ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఎస్ సంగీత అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో పోలియో చుక్కల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు అనే నినాదంతో పిల్లలను అంగవైకల్యం నుంచి కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్, డాక్టర్ వెంకట్ సాయిబాబా, జై శ్రీకాంత్, విశాల్, రాములు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తార్నాకలోని బస్తీ దవాఖానలో పోలియో చుక్కల కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి, బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు

ముదిరాజ్‌లకు ప్రాధాన్యం : కిషన్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసి ముదిరాజ్ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



అలయ్ బలయ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

బౌద్ధనగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్ కులస్తులకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం ఇస్తామని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయనతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కిషన్ రెడ్డి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తామని, వారి హక్కుల కోసం కృషి చేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా అందరూ ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధనకోసం పోరాడాలన్నారు.

అనంతరం మాల్కాజగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల్లో ఉంటూ వారి బాగోగులు కోరేవాడే నిజమైన నాయకుడని, రాజకీయాలు ఎవరికి శాశ్వతం కావాన్నారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులను అభినందిస్తున్నానన్నారు. ముదిరాజ్ కులస్తులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమసంఘం ఫౌండర్ చైర్మన్ సంజీవి ముదిరాజ్, అధ్యక్షుడు అమ్మగారి యాదగిరి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వి.సతీష్‌ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకుడు ఎం.నాగేశ్ ముదిరాజ్, లల్లూ ముదిరాజ్, సభ్యులు కనకట్ల హరి, ఆకారం రమేష్, గణేశ్ ముదిరాజ్, గౌరీ గణేశ్, సునీల్ ముదిరాజ్, విజయ్‌కుమార్, వద్ది శ్రీను, మాణికేశ్వరినగర్ శ్రీనివాస్, వెంకటస్వామి, తుమ్మల శ్రీనివాస్, రాంబాబు ముదిరాజ్, మేకల కీర్తి, ప్రవళ్లిక, సుజాత, మమత తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడాలి: కిషన్‌రెడ్డి

పద్మారావునగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎంతో పురాతనమైన హిందూ సంస్కృతి,సంప్రదాయలను భవిష్యత్తు తరాలకు తెలిసేలా కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖ వారి సౌజన్యంతో పద్మారావునగర్ స్కందగిరి శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా 25వ తెలంగాణ వేద విద్వన్మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ముగింపు రోజైన ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మన సనాతన ధర్మం ఎంతో గొప్పదని, వేద ధర్మం కోసం పాటుపడుతున్న జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. వేద విద్యను ప్రోత్సహించడం ద్వారా సనాతనధర్మాన్ని పరిరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తూములూరి సాయినాదశర్మ, ప్రధాన కార్యదర్శి పసుమర్తి బ్రహ్మానందశర్మ, రజతోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్‌వీ సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చింతపల్లి సుబ్రమణ్యం, ఆలయ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణిలు, వేద పండితులు, బీజేపీ నాయకులు భరత్‌గౌడ్, బండ కార్తీకరెడ్డి, శ్యాంసుందర్ గౌడ్, టి.రాజశేఖరరెడ్డి, కేఎం కృష్ణ, వేదపండితులు వేదవిద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి సంపూర్ణ మద్దతు

● కట్టెల శ్రీనివాస్‌యాదవ్

రాంగోపాల్‌పేట్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు తెలంగాణ రాష్ట్ర యాదవసేన పూర్తి మద్దతు ప్రకటించింది. నవీన్‌యాదవ్ గెలుపుకోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పీజీ రోడ్డు బాపూబాగ్‌కాలనీలోని తెలంగాణ రాష్ట్ర యాదవ సేన చైర్మన్ కట్టెల శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో యాదవసేన సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుని నవీన్‌యాదవ్‌కు భారీ మెజారిటీ అందించేవిధంగా పనిచేయాలని, ఇందులో బీసీలను సైతం కలిసి మద్దతు కోరాలని సమావేశంలో నిర్ణయించారు. కట్టెల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం నవీన్‌యాదవ్ పేరు ప్రకటించినప్పుడే గెలుపు ఖాయమైందన్నారు. నవీన్‌యాదవ్‌కు లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందటం ఖాయమన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే భారీ విజయాన్ని అందిస్తాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండువందల కోట్ల రూపాయలతో అభివృద్ధిపనులు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్ గల్లంతు కావటం ఖాయమన్నారు. యాదవులతో పాటు బీసీ, మైనారిటీ ప్రజల మద్దతు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాదవ్ సేన సభ్యులు పెండమ్ శ్రీనివాస్ యాదవ్, కిషన్‌యాదవ్, మేరుగు శ్రీనివాస్ యాదవ్, మేకల శంకరయాదవ్, నీలం శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కట్టెల శ్రీనివాస్ యాదవ్

రాజకీయంగా ఎదిగినప్పుడే దళితులకు సమన్యాయం

● బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు

ముషీరాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : దళితులు రాజకీయంగా, విద్యాపరంగా ఎదిగినప్పుడే సమాజంలో సమన్యాయం లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు సూచించారు. ఆదివారం రాంనగర్‌లోని ఎస్ఆర్‌డీ గ్రౌండ్‌లో తెలంగాణ దళిత రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో దసరా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు ఐక్యవేదిక కన్వీనర్ వివేక్, కోకన్వీనర్ శ్యాంసుందర్‌లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 50వేల పై చిలుకు ఉన్న దళితులు రాజకీయాలను శాసించే స్థాయిలో ఎదగాలని సూచించారు. 13 ఏళ్లుగా దసరా మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నియోజకవర్గంలో దళితులను ఏకతాటిపైకి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా దళితులు ఏకమై రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. రాష్ట్ర దళిత ఐక్యవేదికలో యువతకు ప్రాధానత్య ఇస్తూ ప్రోత్సహించాలన్నారు. ఐక్యవేదిక కన్వీనర్ వివేక్, కోకన్వీనర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ నియోజకవర్గం వారిగా త్వరలో నూతన కమిటీలు వేసి ఐక్యవేదికను మరింత బలోపేతం చేస్తామన్నారు. కమిటీల నియామకాలలో యువతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రచనశ్రీ, దళిత ఐక్యవేదిక నాయకులు గజ్జల సూర్యనారాయణ, గడ్డం నవీన్, గండి కృష్ణ మాదిగ, మల్లేష్, సదానంద్, స్వామి, గిరి, నందగిరి నర్సింహ, నర్సింగ్‌రావు, సంగపాక భాస్కర్, వై. శ్రీనివాస్‌రావు, హరీష్, భాస్కర్, రమేష్, జనార్దన్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య విద్యార్థి నాయకులు

బీసీ రిజర్వేషన్లపై కుట్రలు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కొంత మంది కుట్రలు చేస్తున్నారని టీఎస్‌ఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎన్.ఎం.శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు. ఉస్మానియా ఐక్య బీసీ విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న అగ్రవర్ణ కుట్రపూరిత ధోరణికి వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్ పేరుతో అగ్రవర్ణాలు వారి జనాభాకి మించి, వారి పేదరికానికి మించి 10 శాతం రిజర్వేషన్లను అనుభవిస్తున్నారని అన్నారు. అత్యంత వెనకబడిన బీసీల రిజర్వేషన్లను అడ్డుకోవాలనుకోవడం సిగ్గు చేటన్నారు. తమ రిజర్వేషన్లను తమకు దక్కకుండా చేయాలని కుట్రలు చేస్తే దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు, తాళ్ల అజయ్, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుమంత్, టీడీఎస్ ఎఫ్ విజయ్ నాయక్, గౌతమ్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.




ఏకాధి సిల్వర్ జువెలరీ షోరూమ్‌ను ప్రారంభించిన అనంతరం నగలను ప్రదర్శిస్తున్న సినీ నటి అనసూయ భరద్వాజ్

ఏకాధి సిల్వర్ జువెలరీ ప్రారంభం

బంజారాహిల్స్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డులో ఏర్పాటు చేసిన ఏకాధి సిల్వర్ జువెలరీ షోరూమ్‌ను ఆదివారం సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్, నిర్వాహకులు వేణు రాచకొండ, శివ చరణ్ వుప్పలంచి, స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ వెండితో మహిళల మనసు దోచేవిధంగా జువెలరీ సిద్ధం చేయడం అభినందనీయమన్నారు. సంప్రదాయ అభరణాలు ఆకట్టుకునేలా ఉన్నాయని తెలిపారు. నిర్వాహకుడు వేణు రాచకొండ మాట్లాడుతూ సంప్రదాయ బంగారు కళాకారులు చేతితో తయారు చేసిన వెండి ఆభరణాలను అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. సంస్థ డైరెక్టర్ స్వప్న మాట్లాడుతూ హైదరాబాద్‌పాటు రాజమండ్రి, నిజామాబాద్‌లో ఏకాధి అందుబాటులో ఉందని, త్వరలోనే భీమవరంలో ప్రారంభించనున్నట్టు చెప్పారు. ప్రారంభోత్సవం పురస్కరించుకొని ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్టు ఈ ఆఫర్లు అక్టోబరు 22 వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

'కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు'

ఏఎస్‌రావునగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ యజమాన్యాల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ఆరోపించారు. ఆదివారం కమలానగర్‌లో నిర్వహించిన సీఐటీయూ కాప్రా సర్కిల్ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలన్నారు. సభ అనంతరం సీఐటీయూ కాప్రా సర్కిల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా పి.గణేష్, సభ్యులుగా కొండల్ రెడ్డి, మణికంఠ, నరసింహ, కృష్ణ, సుధాకర్, రమేష్, ఆదం, బీమా, రవిందర్ రెడ్డి, యాదగిరి, అశోక్, దుర్గయ్య, శాంతకుమారి, ఎల్లమ్మ, రామకృష్ణ, రాజిరెడ్డి, ఖాజా, మహేష్, వెంకట్రావు తదితరులు ఎన్నికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్